# పరాభవం

నిశాంత్ మంచి అందగాడు. చూస్తే వాలు ఇట్టే ఆడపిల్లలను ఆకర్షిస్తాడు.

అమాయకంగా, బేలగా కనిపించే లలిత తనకు తెలియకుండానే నిశాంత్ ప్రేమ వలలో చిక్కుకుంది. వాళ్ళ ప్రేమ "లవ్ ఎట్ ఫస్ట్ సైట్"కి ఉదాహరణ.

ఓ "బంద్‌రోజు" ఆర్.టీ.సీ బస్సుకై వేచి వున్న ఆ ఇరువురికి పరిచయం ఏర్పడింది. కలిసి ఆటోలో ప్రయాణం సాగించినంత సేపట్లో, ఆటోలోని కుదుపులకు వాళ్ళ హృదయాలు కదిలి అవి ఒకరిని, ఒకరు వదలనంత దూరం ప్రయాణం చెయ్యాలన్న నిశ్చయానికి వచ్చాయి.

లలితకు కోపంగా వున్నా, వారం రోజులుగా జాడలేని నిశాంత్‌ని చూసేసరికి ఆనందంతో గంతులేసింది ఆమె హృదయం.

ప్రేమకు పర్ణశాలలైన పార్కువైపు నడిచారిద్దరు. నిర్మానుష్యమైన చోటు వెతుక్కొని, ప్రేమ బాసలాడుకుంటున్నారు. లలిత వంక చూస్తూ లాలనగా "ఎన్నాళ్ళింక మనకీ మాటల ప్రేమ?" అన్నాడు నిశాంత్ మౌనంగా వున్న లలితనుద్దేశించి. మన మనసులు పెనవేసుకున్నాయి. నిజానికి మన అంతరంగాల మనువు ఎప్పుడో జరిగింది అంటు ఆమె అధరాల వంక ఆశగా చూస్తూ చుంబనసేవలో మునిగిపోవాలని పరితపిస్తున్నాడు నిశాంత్.

"పరవళ్ళు త్రొక్కే వయస్సులో పరువాల్ని అదుపులో పెట్టుకుని, మనసు, మనసు కలయికలో, మధురమైన అనుభూతిని పొందేది ప్రేమ" అని అనగానే లలిత అప్పుడే తొందరెందుకు నిశాంత్ అంటు వారించింది.

ఓపిక తగ్గిన నిశాంత్ చిరుకోపంతో, "అసలు నీకు నేనంటే నమ్మకం కుదరలేదు. నా ప్రేమను అనుమానిస్తున్నావు" అంటు చిరాకు ప్రదర్శించాడు.

తమ ప్రేమ అసలే జట్‌స్పీడ్‌లో పుట్టింది కదా! అలాగే మాయమవుతుందేమోనని భయపడి అయిష్టంగా వున్నా "నీ ఇష్టం నిశాంత్, ఒక కండీషన్" అంది లలిత. అనుమానంగా చూసాడు నిశాంత్. "ఆపని చేసేప్పుడు కళ్ళు మూసుకోవాలి" అమాయకంగా అంది లలిత.

తన పాచిక పారినందుకు సంబరంతో చుంబన సేవకు సంసిద్ధుడయ్యాడు నిశాంత్. మత్తుగా మైమరుపుగా కళ్ళు మూసుకుంటున్నాయి. అంతే!

"యూ ఛీట్ బాస్టర్డు" "లవ్ క్రిమినల్" అంటు వింతగా మాటలు వినిపించాయి. ముద్దు వ్యవహారం ఇంకా మొదలవ్వకుండానే చిగటు పుట్టిందేమిటి అనుకుంటున్న నిశాంత్‌కు మరుక్షణం ఏదో పదునైన వస్తువు గట్టిగా తగిలి షాక్ నుండి తేరుకున్నాడు. జట్‌స్పీడ్ ప్రేమగాడి అయోమయానికి సమాధానంగా ముందు హైహీల్స్ చెప్పు కనిపించింది. ఆ మరుక్షణం అతని చెంప చెళ్ళుమంది. గుండె జల్లుమంది.

యూ... యూ... అంటు నిర్ఘాంతపోయాడు నిశాంత్.

ఎస. నేనే గుర్తున్నందుకు సంతోషం. "యూ రోగ్, డర్టీ క్రీచర్. ఇంకా ఇలా ఎన్నాళ్ళు



మోసం చేస్తావు? అందంతో ఆకర్షించి ప్రేమ దోమ అంటు మాయమాటలు చెప్పి అమ్మాయిలను పొందాలనుకున్నావా! "ఇప్పుడు కిస్ అంటావు. ఇంకా సేపటికి డియర్ మిస్ అంటు మిస్‌టేక్ చేస్తావు. ఆపై సెంటర్ సెన్షన్ అంటూ, సెన్షేనల్‌గా మిస్ అవుతావు. లలితను లాలనగా, సుజాతను సుతారంగా ప్రేమలోకి దింపుతావు" అంటు తనలోని బాధను వెల్లబోసుకుంది సునిత.

ఈ హఠాత్ పరిణామానికి నిశాంత్‌లో చలనం లేదు.

గుజ్జుల
వెంకటకృష్ణారెడ్డి

వారం రోజులుగా మాయమైన నీ గురించి వాకబు చేశాను. సునిత కలిసి నీ గురించి అంతా చెప్పింది. మీ మధ్య వారం రోజుల క్రితమే పరిచయం ఏర్పడిందని అది ప్రేమవారధిగా మారి నువ్వే రథసారధినంటు ఆమె మదిలో గదిలో రథసారథ్యం సాగించిన మాట అబద్ధమా చెప్పు నిశాంత్ చెప్పు అంటు ఆవేశంగా ఆక్రోశించింది లలిత.

ల... ల... లలిత అంటు ఏదో చెప్పబోయాడు నిశాంత్. అంతలో... ఇప్పుడేవో పోకిరి కబుర్లు చెప్పాలని చూస్తున్నావా! "షటప్, బ్లడీ ఛీట్" అంటు కల్పించుకుంది సునిత.

ఆడాళ్ళిద్దరు కలిసారు. ఇక సమస్య జటిలమవుతుందేమోనని అనుమానించిన నిశాంత్ నిష్క్రమించే ప్రయత్నించాడు కాని "వారి వారి నడుమ మురారి"లా చిక్కుకున్నాడు.

"ఎంత మోసం, తృటిలో తప్పింది గండం" ఊహల ఉయ్యాలలో ఊపిరి పోసుకున్న ప్రేమ ఊబిలో పడనందుకు లలిత మనసు లలితానందం చెందింది. కంటతడి పెట్టుకుంటున్న సునితను ఓదార్చి, "నీ ప్రేమ తప్పక ఫలిస్తుంది. నువ్వు నూరేళ్ళపాటు సుమంగళిగా వర్ధిల్లు" అంటు వాళ్ళకి దూరంగా, తన గత స్వభావానికి దగ్గరగా ప్రయాణం సాగించింది లలిత.

విజయగర్వంతో తనకేసి చూస్తున్న సునితను ఛీ!ఛీ! అల్లరి, చిల్లరిగా తిరిగే నిన్ను కాదన్నానని, నీలో స్వచ్ఛమైన ప్రేమకు అర్హతలేదన్నానని, ఇంత మోసం చేస్తావా? "యూ బిచ్!" అంటు అరిచాడు నిశాంత్.

"కూల్ డౌన్ మై బాయ్, కూల్ డౌన్. నాకు దక్కని అందాన్ని, పొందును లలితకు దక్కనిస్తానా? వలచి వచ్చిన వనితను కాదన్నావు.. చూసావా పరిణామం! "ప్రేమ, దోమ, లలిత నా పంచప్రాణం, నాది రామబాణం అంటు నీతులు వల్లించావు. ఇప్పుడేం చేసింది నీ లలిత. ఏది నీ ప్రేమ దేవత గాయబ్, గాయబ్ పోయిందే" అంటు హేళన చేసింది సునిత.

"..."గుండె బరువెక్కింది నిశాంత్‌కి.

ఇప్పటికైనా తెలుసుకున్నావా ఆడదాని పగ ఎంత లోతైందో టేక్ కేర్! అంటు ప్రతీకార జ్వాలలు చల్లార్చుకున్న సునిత వెనుతిరిగింది.

కళ్ళముందే మాయమైపోయిన తన ప్రేమ దేవతను తల్చుకుంటు, అడుగులు తడబడుతు కదలబోయాడు నిశాంత్...

లోవు